న బృందావనమును నుండెను. అచట నొకయంగణము కొంతదూ
రమున నొక చేదబావియు నుండెను. ప్రాతఃసమయమునను సంధ్యావే
ళను సేవకుఁడు నీళ్ళుతోడి చెట్లకుఁబోయు కడవ యచట బోర్లింపఁబడి
యుండెను.

ఘంటలు పదునొకండగునప్పటికి భోజనకూటములో రెండు
పీటలువైచి దానిముందు విస్తరులలో అన్నము పప్పు కూరలు మొద
లైనవి వడ్డింపఁబడియుండెను. అపుడు నిమ్మపండువంటి శరీరచ్ఛాయ
యు గంభీరమగు గుండ్రనిముఖమును సంపెంగమొగ్గవంటి ముక్కు
ను కాటుకకన్నులును పలుచని శరీరమును గలిగి రమారమి ఇరువది
యైదు సంవత్సరముల వయసుగల యొకస్త్రీ బయటికివచ్చి ముసలా
మెనుజూచి 'అత్తా మీకుమారుడింకనేమి సేయుచున్నారు? విస్తరు
లలోవన్నె చల్లఁబడిపోవుచున్నదే" యనెను. "ఇదిగోవచ్చుచున్నాను"
నియింటి యజమానుఁడు కాలుసేతులంగడుగుకొని వచ్చిపీటపైఁ గూ
ర్చుండి "అమ్మా శోభావతీ" యని రెండుమూఁడు సారులు పిలిచెను.
పిల్లపలికినదిగాదు. అంత ముసలామె కోడలినిజూచి "కల్యాణీ, పిల్ల
కోపముతోనున్నది. నీవైన వెళ్ళిదీసికొనిరా" యనెను. కల్యాణికూతు
రున్న గదిలోనికివెళ్ళి "శోభావతీ, బీరువాలోనున్న బొమ్మలకం
టె ఆ బొమ్మలెక్కువాయెనా! మాఅమ్మలే, భోజనముసేయు
చుండు వేళను బజారుకువెళ్ళి నీకువలయునన్ని బొమ్మలు కొందువు
గా" యని చేయిపట్టి లేవఁదీసికొనివచ్చి తండ్రిప్రక్కను పీటపై కూ
ర్చుండఁబెట్టెను. అంత తండ్రి కూతురు భోజనముచేసి చేతులంగ
డుగుకొని తాంబూలము దీసికొని మిద్దెమీఁదికివెళ్ళిరి.

మిద్దెమీఁద పెద్దకూటమును వీథివైపు నొకగదియు కూట

# శోభావతి.

—:o:—

## రెండవ ప్రకరణము

---

హిందూదేశమందలి సుందరమైన నగరములలో నొకటియు చోళరాజులకు ముఖ్యపట్టనమును నైన తంజావూరు రాజరాజచోళుని కాలమందు చాలనున్నత దశయందుండెను. ఇచట మిగులసుందర మైన దేవాలయ మొకటికలదు. అందు ఇన్నూరడుగుల యెత్తుగల గోపుర మొకటియుండెను. అంతయెత్తైన గోపురము మఱి యే దేవాలయ మందును లేదు. దాని గుమ్మటము ఇరువదియైదున్నర చదరపుటడుగు లుగల యొకేనల్లరాతిబండలో చెక్కఁబడియుండెను. ఈయాల యములో నొకటేబండయుండఁ దొలిచిన నందియు నొకటుండెను. చోళరాజులకు తర్వాత నిటనుండనిచ్చలేక లక్ష్మితొలఁగిపోయెను. ఇచట వీధులు మిగుల విశాలమైయుండెను. రాచనగరున కుత్తరము మున నొకవీథియందు గారతోఁగట్టబడిన స్తంభములుగల యొకమి ద్దెటిల్లుండెను. ఆయింటిగుమ్మమున కిరుపార్శ్వములయందును విశాల ములైన యరుఁగులుండెను. ద్వారబంధమున సొగసైనలతఁగపనిఁ తీసి చిలుకలుచెక్కఁబడి నడుమ జయలక్ష్మి అమర్చఁబడియుండెను. లోప ల విశాలమైన ముంగిలియు నడిపార్శ్వమున నాలుగు కంబములుగలపె ద్దకూటము పేర ... నొకగదియునుండెను. ఎడమప్రక్కనున్నవడసా లయందు ముగ్గ... ది కొక్కడు పెఱుగుచుండెను. అమిద్దెమీఁద

నిన్ననే తంజాపూరునుండి వచ్చినాడు. నేఁడుసంధ్యవేళ తనచెల్లె లిని దీసికొనితిరుగా వెళ్ళవలెనని యున్నాఁడు. రాత్రినేనతనితో మాట లాడుచుండ నీప్రసంగవశమున మీయల్లునిమాటవచ్చి [illegible] అతఁడు నియోగ్యులలో తప్పిపోయినాఁడని [illegible] ప్రశస్తముగా చెప్పుకొనిరి యు దీనికి కారణము వేశ్యాసహవాస మనియు అతఁడుచెప్పెను. తుదకు ఎప్పటిమాటకు మీరు జాగ్రత్తచేయుట బాగు. పెద్ద బుద్ధితెలిసి నాలుగు సంవత్సరములైనదే, తొందరనే మీ రేలకార్య మువిరమింపఁజేయరాదు! యన్నాళ్ళకైనను వారిసాత్తేగదా!"

రామచంద్రయ్య —"సెట్టి, నాలుగు సంవత్సరములనుండి వాసినయుత్తరములకు లెక్కలేదు. ప్రత్యుత్తరమొక్కటైనను లేదు. వారిసాత్తేయని పిలుపులేనిదే నాయింట అన్నము లేదని పంపుదునా యేమి?" యని ముఖము చిన్నదిచేసికొని కూర్చుండెను.

సెట్టి —"అయ్యా ఘంటలు పదిగావచ్చినది. నేనువెళ్ళెదన" నిచెప్పుచుందాను దెచ్చిన సరకులో గొంతయచట నుంచి కొంతదీసి కొని వెళ్ళిపోయెను. కొంతసేపటికి పార్వతమ్మ బయటికివచ్చి "నాయ నా! రామచంద్రా! మామగారినిదీసికొని స్నానమునకురమ్ము. పెద్ద వారాకలికి నిల్వలేరు."

రామచంద్రయ్య "ఇదిగో" యనుచు లేచి సెట్టియుంచిపోయి నసరకులనుదీసి లోపల బెట్టి మామగారినిగూడ దీసికొని వెళ్ళి యిరు వురుస్నానముచేసి మడికట్టుకొని ముఖమునను ఫాలమునందు ను భుజమునందును విభూతి రేఖలుదిద్దుకొని పీటలపైఁగూర్చుండి దగ్గర నున్న చెంబులోని నీళ్ళను కొంచెముచేతఁబట్టుకొని ఆపోశనము చేసిభోజనము చేయసాగిరి. కల్యాణి యిద్దఱికిని వడ్డించుచుండెను.

హయగ్రీవులు.—"అమ్మా! కల్యాణి, బిడ్డకును [illegible]

శోభావతి భోజనముచేసి చేయి కడుగుకొని గుంజన తడిబట్ట ను భుజముపై వేసికొని మిద్దెమీఁదికివెళ్ళెను.

కూతు రిప్పుడు వయునముగానని చెప్పినది మొదలు కళ్యాణి కేమియుం దోఁచక సుభద్రమ్మతో "వదినగారూ! మీరింత ప్రీతిగ నుండబట్టి మిమ్మునొక యాలోచన నడుగ దలఁచినాను, అడుగుదునా!" అనెను

సుభద్రమ్మ—వదినెను వరుసకే ప్రేమయుందునన్న మీ తోఁబుట్టువుగ నెంచుకొందునుగాని భయముంచుకొనవద్దు.

కళ్యాణి—"కోడలి విషయమున మీపెద్దామ జూపెడి గడి ముడిపాట్లు మీరు చూచుచున్నారుగదా!(యని కన్నులనీరు గ్రమ్మ నుండ) వదినే! నేను కాపురమునకు వచ్చిన తర్వాత ఎన్నాళ్లకు పిల్ల లు లేక మా అత్తగారు రేష్టపెట్టి నాచేత నెన్నియో నోములు నోఁపించి యీపిల్ల కలిగినది. మగవాండ్లు పుత్రి యున్న మాకేచింతలేక పోవునుగదా అదే మగపిల్లవాఁడని మనసు తృప్తిఁజేసికొని కంటికి రెప్పవలె నాకీన పిల్లను అత్తగారు చక్కఁగా జూచుకున్న నిదె మాకు వేఱుచింత కావలయునా! యెంతభాగ్యమున్న నేమి? పిల్లదాని యాధారమేగదా కావలసినది! నాకన్నను మా అత్తగారికి పిల్లయనిన ప్రాణముతో సమానము ఇవియన్నియు మా ముసలామె విన్న"యని దుఃఖముగలదై కన్నీటి ధారలు గురియుచుండ మాటాడలేక ముఖమునకు చెరగొంగు పెట్టుకొనెను.

ఆమెదుఃఖమును జూడలేక సుభద్రమ్మ కన్నులనీరు పెట్టుకొని లేచి చేయికడుగుకొని కల్యాణియొద్ద గూర్చుండి ముఖమున చెరు గొంగుతో కన్నులుదుడిచి "వదినే నేనున్నంతవఱకు పిల్లకొకలోటులేక జూచుకొనెద. అందుకై మీరుచింతపడ నక్కఱ లేదు. శోభా వతి చూచిన దిగులొందదా! ఆమె స్వభావమట్టిది, ఏం చేయుదము!

నేమి యారడిబెట్టునోయనియు కిసికొనివెళ్ళిన తిరుగవారు పిలువకున్న నేమి చేయువలయు ననియు యోచనల వలన కల్యాణికిఁ గంటికిని దురిరాదయ్యె. రెండుఝాములగు నప్పటికి శోభావతి మొలకువవచ్చి తల్లిని "అమ్మా మెలకువతోనే యున్నావే, మేలనిదురరాలేదు" అనెను.

కల్యాణి—తల్లి నాకేమో నిద్రపట్టలేదు గాని వివాహమై నాలుగైదు రోజులైనదే మనము రేపైన యూరికి వెళ్ళిన బాగుండునుగదా?

శోభావతి—అమ్మా' నేనిప్పుడు రాదలఁచుకోలేదని నిన్న చెప్పలేదా? నీకయినను ఏమి తొందర? యింటియొద్ద అవ్వయున్నదిగదా!

కల్యాణి—అవ్వయున్నది గాని, పనిలేనిదే వృద్ధురాలు సేలయుండవలెను? మీాయత్తగారి చిటిపెటలతో పది దినములైనది, యింకను యుండుటెట్లు, యెన్నైన పడెదనుగాని నిన్నువిడిచిపోవ నాకుమనసు లేదు.

శోభావతి—అమ్మా అన్నియు తెలిసినదానవు నేను నా యని నీవెఱుగవా! లోకమునకెల్ల నొకస్థలమేయు మనకొకస్థలము నాదుర్దినములవలన నిరునన్ను దలఁచుకుండుటచే మీారెంతగా జూచుచున్నను నరణ్యవాసము జేయుచున్నట్లుండెను. అది యెఱిగియున్నను నాకేమాత్రము కష్టముదోఁచలేదు, దయామయుఁడైన భగవంతుఁడు, కొన్నాళ్ళు కష్టము పెట్టినను తర్వాత సుఖము నిచ్చును. మావారి నడవడిచూచిన లోకులకు వెఱచి మీాకు గ్రహచారమున్నట్లున్నదే గాని ప్రేమతో వారాసిరని తోఁచలేదు. కనుక నేనిచ్చో మునుపటివలె చింతలపాలగుటేగాక నాకై మీాకును

మున కాతురపడు చకోరమువలె వాకట తపించుచున్న నన్నింత కారించుట నీకుఁ బాడియా? నిన్నునమ్మిన నాపై దయదప్పిన నాగతి యేమి? కనక రత్నమా! మరుబారింబడి సులమల మాఁడుచున్న నన్నుఁ జల్లఁజేయుమా! సుందరీమణీ! నా విన్నప మాలకింపుమా ''

కనకరత్నము బదులుపలుకలేదు. డబ్బు లేదని తెలిపిన కనకరత్నమెమిమండిపడునో యని భయపడుచు చెప్పక విధిలేదని తెలిసి పెదవులు దడపుకొనుచు పట్టాభిరాముఁడు ''నా బహిఃప్రాణమా! నిన్నుఁజూసి యుండలేక అప్పుడే మా తండ్రియొద్ద డబ్బుదీసికొని రాఁదలఁచి యింటికివెళ్లగా నాయన యూరికి వెళ్లెనట. రేపాయన రాకున్నను నెవరినైన నడిగి బదులైనఁ దేక మానను'' అనెను.

కనకరత్నమునకు సుమారిరువదిరెండు సంవత్సరము లుండును చామన చాయగలిగి స్థూలశరీరమును, పొట్టిమొగమును చిన్న కన్నులును కొంచెమెత్తైన దంతములును గలిగి యుండెను.

వరసతి యెంత చక్కనిదైనను కనులకు సహించదు కాఁబోలు 'రాజు మెచ్చినదే రంభ'యన్నట్లు శోభావతియొక్క యెడమపాదమునకైన సరిపోలనిజారిణి పట్టాభిరాముని కనులకప్సరస్త్రీయై తోఁచుచుండెను.

పట్టాభిరాముని మాటవిని కనకరత్నము తోకదొక్కిన సర్పమువలె మండిపడి ''ధనము కూడఁబెట్టుకొనవలయును. చెలిమి యెక్కువగావలయునన్న వలనుగాదు, ఇఁక నీవు వెళ్లు'' మనెను.

పట్టాభిరాముఁడు—(లేచి దానిహస్తముఁ బట్టుకొని) ''నా బహిః ప్రాణమా! నీవట్లనకుము నిన్ను వంచన చేసిన ఫలము నాకేల!''

కనకరత్నము— (ఆతనిచేతి నవతలికి [illegible]) '' మగవారి

నిచ్చి, కుడుములు బొబ్బట్లతో, సంక్రాంతికిఁ భోజనములు పెట్టెను.

లోకములో నెట్టి బీదలకైనను నింటనిప్పట్టుగానున్నను తమ బిడ్డలు తిన్ననేకాని తృప్తియుండదుగదా!

ఆనాఁటి కల్యాణి తనపినతండ్రి గారమాకైన ఉమాపతిని బిలిపించి, ఫలాహారములను గిన్నెలోఁ బెట్టి, పట్టుబట్టఁగట్టి, పసుపుచీర, రవిక పెట్టి, తంజావూరికంపెను. ఉమాపతి వానినన్నింటిని భద్రముగాఁ గొనివచ్చి, శోభావతికిచ్చి యాదినమచటనుండి, మఱునాఁడు పయనమయ్యెను.

శేషయ్యయును, సుభద్రమ్మయును, రెండు దినములుండి. వెళ్లవచ్చునని, బలవంత పఱచిరిగాని, యతఁడవసరముగా వెళ్ళవలయునని చెప్పి శోభావతింజూచి ''అమ్మా' అక్కయ్యకేమి చెప్పుదునని'' నని యడిగెను

సిగ్గువారితో మాటాడు నలవాటులేనందున లజ్జచేఁ దలవంచుకొని, శోభావతి మేనమామంజూచి, ''మామా! మానాన్నగారితోను, అవ్వతోను, అమ్మతోను, నేను సౌఖ్యముగ నున్నానని చెప్పుడు''అని లోపలికివెళ్ళెను. ఉమాపతి యందఱితోఁ, దన పయనముఁ జెప్పి వెళ్లెను.

సుభద్రమ్మ పిండివంటలు పంపించినవాని నందఱికిను బంచిపెట్టి, శోభావతికిని నిచ్చెనుగాని, మాసము దప్పియుండుటవలన శోభావతికేమియు రుచింపకయ్యెను. అన్నమితవుచప్పె, శరీరము చిక్కి, ముఖము తెల్లఁబాఱెను. బడలికచే మునుపటివలె చిన్నత్తగారికి సహాయపడుట కోపిక లేకుండెను. సుభద్రమ్మ మృదువైన మనస్సుగలది కావున కోడలికన్నము రుచించుటకై నెయ్యియేని పచ్చళ్లు నూరుగాయలు నోరుబింకము మొదలైనవిచేసి బలవంతపఱచియన్నముఁ బెట్టుచుండెను.

పట్టాభిరాముఁడు—సుందరీ! నీ వందులకై సందేహపడుచున్నావా! ఇదిగో! రేపు వచ్చెదనని నా స్నేహితుఁ డుత్తరము వ్రాసి యున్నాఁడు చూడుము.

ఇట్లనుచుండ వీధినుండి యిద్దఱు పురుషులు వచ్చి "ఓరీ దొంగ కొడుకా!" యనుచుఁ రెక్కలు విఱిచి గుంజకుఁ గట్టి "పద్మావతి యెఱుఁగదని పొరుగూరివాఁడనని బొంకితివి. మేము కూడ నెఱుఁగ మనుకొంటివా? కోటికి గతిలేనివాఁడవు పద్మావతి నేవరించి తీన వచ్చు ననుకున్నావటరా!" యని నాలుగు చఱపులు చఱచిరి.

అంతఁ బద్మావతి లేచివచ్చి "రేపటినుండి యిట్టి బొంకులు బొంకి నావంటి జవరాండ్రను మోసపుచ్చకు" మని మూలనున్న చీపురుకట్టతోఁ గొట్టుటకుఁబూని, తుదకుఁ గట్లువిప్పి "వెళ్ళఁగొట్టు" మనెను. సద్గుణసౌందర్యరాశియగు నిల్లాలితోఁ గాపురము జేయువారికిట్టి దుర్గతి వాటిల్లదుగదా! నోరుదెరచినఁ దలవంపులగునని దొంగకుఁ దేలుకుట్టినట్లు కిక్కురుమనక, బయటికివెళ్ళి యారాత్రి యెందో దాఁగియుండి యరుణోదయముననే స్వగృహముఁ జేరెను.

మిద్దెమీఁదికి వెళ్ళిన కొడుకును జూచి, జానకమ్మ తానును వెళ్ళి "నాయనా ఇన్నిదినము లెచటనుంటివి! నీవువెళ్ళి మాసము గా వచ్చినదే ఆ దుష్టురాలి నంటుటచే గదా నీ కిన్నితిప్పలు బడవలసి వచ్చె కన్న తండ్రికిఁగూడ వెగటగునట్లు జేసినదిగదా మహాపాతకి! పోనిమ్ము. ఎవరికెట్లున్నను నీవు కంటఁ బడిన నాకుఁజాలును ఉదయము తొమ్మిదిఘంటలు కాకమునుపే యాఁకలికి నిలువలేనివాఁడవు భోజనమున కెట్లు పరితపించుచుంటివో" యని తల్లి దుఃఖించుచుండ, తన దుస్థితి బయలుపడిన ముఖమున సున్నమ్ము వేయుదురని యదార్థమును దాఁచి "అమ్మా నా స్నేహితునితోఁగూడఁ దిరుచినాపల్లికి వెళ్ళి

యుంటిని. అతఁడు నన్ను రానియ్యలేదు. నేఁడిప్పుడు రాగా, నతని తోఁగూడ వచ్చినా"నని చెప్పెను, శేషయ్య కొడుకురాక తెలిసియుఁ దెలియనట్లూరకుండెను.

శోభావతి కేడుమాసములు వెళ్లెను సాధారణముగ నంత స్త్రీలేగాని స్త్రీలుగూడ గర్భవతులుగా నున్నపు డనేకవిధమైన తేజస్సు గలిగియుందురు సహజసౌందర్యవతియైన శోభావతినిగుఱించి వేఱుగ వర్ణింపవలయునా? ఆ శోభనాంగి శరీరమునం దాభరణము లేవియు లేకున్నను, పున్నమనాఁటి పదియాఱుకళలతో వెలుఁగుచున్న చంద్రుని వలె నుండెడు. ముఖమున కలంకారముగ ముక్కునం దొకవంక పుష్యరాగముతో మెఱయుచుండు ముక్కఱయు, మఱియొకవంక పచ్చపొదిపిన గోట్టము నుండెను. చేతులలో బంగారపు మురుగులను గంటమునఁ బసుపుత్రాడుఁ దప్ప తక్కినవన్నియు వేశ్యాలోలుఁడగు భర్త యపహరించుట మనమెఱిగినదే.

"ఏడుమాసములు వెళ్లుచున్నవి ఇంకను దలిదండ్రులు కుఁదోలు పకుండుట పాడిగా"దని శేషయ్య. 'శోభావతి గర్భవతియై యున్న'దని వియ్యంకునకుత్తరమంపెను.

శేషయ్య కుంభకోణమునకు నుత్తరము వ్రాయుట నెఱిఁగి పట్టాభిరాముఁ డిట్లని యోజించెను "లోకమున స్త్రీలు పురుడు చేసికొనుటకుఁ బుట్టింటికి వెళ్లెడు నాచారమొకటి యున్నది. అట్లుండ నీ పిల్ల నెట్లైనను దలిదండ్రులు తీసికొనివెళ్లక మానరు. పిల్ల సొమ్ము లన్నియు నయిపోయినను దానితండ్రి దానికొఱకుఁ బంపుచుండు డబ్బును సంగ్రహించుచుంటిని, ఇఁక నదియు నున్న. అవియన్ని యటుండఁ బిల్ల చీకటిలో వచ్చునపుడు దాని ముక్కుపుడకలు రెండును జుక్కలవలెఁ బ్రకాశించుచుండ వానిమీఁదనే నామనసంత

కడుపునఁ బుట్టిన బిడ్డను శత్రువువలెఁ జూచుచున్న నీకుఁ గదా ముండీ!

శేషయ్య కోపము పట్టలేక లేచివచ్చి, భార్య కొంపపై నొక దెబ్బఁగొట్టెను. "ఓరీ పాపాత్ముఁడా నా చంప మందుచున్న దే" యని జానకమ్మ నెత్తిమోఁదుకొని "పిసిచేతులు విఱుగఁబడిపోను. ముసలిముండకొడుకు కోడలి యందముఁజూచి విఱుగఁబడిపోవుచు న్నన్ను, నాబిడ్డలను జంపుచున్నాఁడే, వీని మొగము మండ, వీనితో నే నేగలేను ఏదో యొక బావిలో మునుకుకొనెదను" అని దయ్యమువలె నఱచుచు దొడ్డిదెప్పుఁ బరుగెత్తుచుండ, శోభావతి పరుగునవచ్చి, దొడ్డితలుపునకు గొళ్లెముఁ బెట్టి, తా నడ్డము నిలువఁబడి, యత్తగారి పాదములం బట్టుకొని, "అత్తయమ్మ కోపపడవద్దు. వారి కఱువది సంవత్సరములు నిండినందున, వేళాకోళమైనది కాన వారి మాటల మనసున నుంచవద్దు. మాయమ్మగా" యని గడ్డముఁబట్టుకొని బ్రతిమాలి కూర్చుండఁబెట్టి యామె యుగ్రతఁ గొంచెము శమించి, తరువాత శేషయ్యయొద్ద కరిగి "మామయ్యగారూ! అత్తగారు పెద్దవారైనారు. ఆమె నేమనవలదు. ఎన్నిదినములైన నొకరింటి భోజనము సరిగాదు. కనుక దయచేసి నన్నంపినఁ బది దినము లుండి వచ్చెద. తరువాత నత్తగారినైనను, జిన్నత్తగారినైనను బంపుదురు గాని" మని యెక్కువ వేడుకొనెను.

ఆహా! పెనిమిటియొక్క క్రౌర్యము మనసున నుంచక ధర్మదేవతయైయున్న నీయబల నాదుష్టభర్త యేమి చేయఁ దలఁచెనో! కాకున్న, నెన్నఁడును గన్నెత్తియైనఁజూడనివాఁడు "పెండ్లము నంపు" డను టెందులకు?

శేషయ్య — [కోడలిం జూచి] శోభావతీ! నేను చేసికొనిన

మూట చేతఁబట్టుకొని రైలు దిగుటచేఁ దోడనే శోభావతియుఁ దన మూట దీసికొని దిగెను.

పట్టాభిరాముఁ డంతట స్టేషనుదారిని వెళ్ళకయుత్తరముదిరిగి యొక మైలుదూరము వెళ్ళి జనసంచారములేక చీఁకటిగ నున్నచోట నొక జువ్విచెట్టుచెంత నిలువఁబడెను. పాపమా సాధ్వి! పెనిమిటివెంటనే నడిచి తానును నిలుచుండెను.

పట్టాభిరాముఁడు కొంతసేపూరక యోచించుచుండి పట్టుపుర దావలెఁ దలనుండి వ్రేలుచు నేలనలంకరింపఁ జాలిన యామె శిరోజముల నొకచేతికిఁ జుట్టుకొని, చెంపపై నాలుగు పెట్లుపెట్టి, "ఓసీ దుర్మార్గురాలా! నీవలననేగదా మా తలిదండ్రులకుఁ గలహములు వచ్చుట? నీపై నింత ప్రీతిగలుగుటకు నా తండ్రి కేమి మహామధ ప్రయోగముఁ జేసితివి? ఇంటనే నీపై నున్నవస్త్రయు నూడఁదీసికొని నిను యమపురి కంప నెంచితిఁగాని మాతండ్రికి భయపడి నాపుస్తకములలో రెండు విక్రయించి వ్యయమున కుంచుకొని, నిన్నిటఁ దోడ్తేవలసిన కేర్పడెను. నీవలననేకదా నేనిన్ని తిప్పలు పడవలసివచ్చె" నని క్రూరముగఁ గొట్ట సాగెను.

పాపమాసుకుమారి చేతులెత్తి నమస్కరించి, "నాథా! మిము దైవసమానముగ భావించియున్నాను. నేను మీదాసి నైనపుడు నా సొమ్ములు మీవిగావే! ఇంతప్రయాసమేల? అచటనే యడిగిన, రెండవమాటాడకుండ మీచేతఁబెట్టి యుండనా? ఇదె తీసియిచ్చెద" నని ముక్కుపుడకలు దీయుచుండెను.

"ఓసీ! దయ్యమా 'నాతో' సమముగా వదరుచున్నావా!" యని పట్టాభిరాముఁ డామెను నేలఁద్రోసి నెత్తిమీఁదను నొడలిమీఁదను జేయి నొచ్చువఱకుఁ గొట్టెను. ఊలాలగు నాయిల్లాలు దెబ్బలకు దాళఁలేక మూలుగసాగెను.

వీరిమాటల సందడివిని ముసలామె బయటికివచ్చి నిశ్చేష్టితయై పడియుండిన మనుమరాలింజూచి గుండెబాదుకొనుచుఁ "తల్లీ నా బంగరు కూనా! నిన్నాపగవారేమి జేసిరే" యని పెద్దపెట్టున నేడువ నారంభించెను ఆమెయేడ్పువిని కళ్యాణి పరుగునవచ్చి, తనగారాబుబిడ్డ యుండిన స్థితినిజూచి, యామెచెంతఁగూర్చుండి, శరీరమును దడవుచు వాపోవుచుండెను.

రామచంద్రయ్య ... చ్చుకొని వారియేడ్పులుడిపి, పాలు దప్పించి వెచ్చవేచ ... చుండఁగొంతబడలిక దీరి చెన్నుటలు ... ప్రావతి కనులు ... చి నలువంకలఁజూచి కన్నులనీరు ... లు గట్టుచుం... నుకొని తన్ను జూచుచున్న తల్లిని నవ్వుచుజూచి తానును కన్నులనీరుపెట్టుకొనెను.

... గినసంగతి ... నన్న యాతురముతో రామచంద్రయ్య శోభావతి శరీరమును ... చుఁ "తల్లీ! యిట్టివిపరీతము జరుగుట కారణ" మని ... చ్చి యడుగసాగెను.

... లపోటు పడినట్లు గయ్యాళియగు నాడుది మగనిని గంపఁబెట్టి యమ్మునుగాని, యుత్తమస్త్రీలు కష్టనిష్ఠురములకోర్చి తమపురుషుల గౌరవమును గాపాడుచుందురు గదా!

నిజముచెప్పిన పనిమిటి పైఁ దనవారి కాగ్రహమును, నన్న టికి దీఱనిపగయును, గలుగునవియు, లోకులువినిన నపకీర్తిగలుగునవియు, జరిగినది జరిగినట్లుచెప్పక మెల్లగా లేచి గోడనానుకొని, తండ్రినిజూచి నాయనా! మీయల్లునికిఁ దిరుచినాపల్లిలో నుద్యోగము గుదురుటచే మేమిరువురము రైలులోవెళ్ళు చుంటిమి. నాకు నాయాసముగఁ దోఁచి స్టేషనులోదిగి తిరిగి ... చ్చునంతలో రైలువెళ్లెను. అంతవఱకు నాపనిమిటి మనసుమంచిది యగుట వేచేయూరు

మంచి యౌషధము లిచ్చుచు వచ్చుటచే రెండు మాసములకు గా యము చక్కగా మానిపోయి శరీరము స్వస్థమై కొంచెము సత్తువ గలిగి యిటు నటుc దిరుగులాడ సాగెను.

పార్వతమ్మకు నానాcటి శరీరస్థిత యెక్కువై చివరకు మంచ మెక్కెను. తనకై వగచి వగచి యా చింతతో నవ్వ మంచమెక్కె నన్న వ్యాకులముతో శోభావతి తల్లికి సహాయముగ నవ్వ కుపచరించు చుండెను. లోకమున గోరిన లెcగాక కడుపునcబుట్టిన పిల్లకన్న నెక్కు వగc జూచుకొనుచుండిన యత్తగారి జబ్బుcజూచి యింక జీవించుట కల్లయని వగచుచుc గల్యాణి యింబవ ప్రమరక కనిపెట్టుకొని యుండెను గాని, ఔషధములవలనను, నుపచారములవలనను, నేమి ప్రయోజనము లేక తుద కామె పరలోకమునకేగెను. పదిరాత్రులు గడచెను, అపరక్రియలు ముగిసెను. దేవుని దయవలన శోభావతి జబ్బు కుదిరిన సంతోషమున రామచంద్రునకును గల్యాణికిని దుఃఖ మంతగ దోcచదయ్యె.

నవమాసములు పూర్తియగుటచే శోభవతి కడుగు పెట్టుట మహాభారముగ దోcచుచుండెను నెలలు నిండిన కొమరితం జ తల్లి, పిల్ల చల్లగా లేయుచలెనని కల్యాణి వేవును వేల్పులకు మ్రొ క్కొను చుండెను.

ఒకదినము రాత్రి శోభావతికిc బ్రసవవేదనముగలిగి కష్టప చుండెను. రామచంద్రయ్య భార్యనుజూచి "ఓసీ! బిడ్డ క్షేమమున ముగ నుండిన చాలును. తెలిసినవారిని బిలిపించెద" నని పలుమా గుచుండెను.

మఱునాcడు పగలు రెండు గంటలకు ఆcడుబిడ్డను గని యొడలు సుఖముగ నుండుటచేతను బిడ్డను జూచిన సంతోషమున

నీచక్కదనము నాకన్నులయందే మెదలుచున్నదే! నీముద్దుమాటలు నా కెప్పుడును చెవిలో మ్రోగుచున్నవే! అని వాపోవుచు కొడుకును జూచి, "నాయనా! నీవింతటి క్రూరకృత్య మొనర్పవచ్చినను నాగుణవతి మనసునుంచక దొంగలు కొట్టిరనిదాచి మనయందలి ప్రీతిచే దండ్రిని బొందఁబఱచి తన సుఖసంతోషములు మనకుఁదెలిపెఁగదా! అయ్యో! నీవట్టి తప్పమొనర్చితివో! భగవంతుఁడు నీకిట్టియాలినిగూర్చె నేమో తెలివిలేక జరిగినది. చదువుకొన్న నీకిట్టి దుర్బుద్ధి కలుగుట నా కనులు చేసిన పాపము కాదా. పోనిమ్ము. తండ్రీ! యిఁకమీఁదనిట్టి కార్యములు కొడిఁగట్టనని యానపెట్టుకొనుము" అని యొకచేత గ్రంథమును మఱియొకచేత నతనిచేయియు బట్టుకొని ప్రతిమాలుచుండెను. "ఒట్టుఁబెట్టుకొనకున్న నీమెవదలదు, పట్టుకొన్న నేమి? సమయమువచ్చినపుడిట్లుచేయకుండుట కెట్లుపీలగు" నని పట్టాభిరాముఁడు తనలో యోజించుకొనుచుండెను.

వీరిద్దఱు గుసగుసలాడ నారంభించుట విని మీనాక్షి తలుపుచెంత నిలచి యంతయు వినుచుండి వీరిమాటలు ముగగనే "యిఁకనుండరా" దనుకొని చప్పుడుగాకుండ మిద్దెమీఁదికి వెళ్లెను. భార్యరాఁక కాలస్యమైనందున కలిగి సుబ్బరాయుఁడు "యేమే, మీనా! నాకునిద్దురవచ్చుచున్నది. తాంబూలమునకని యెంతసేపు వేచి యుందును. నీకు రెండుచలుపులు గావలసియున్నట్లున్నదే" అని యఱచెను.

మీనాక్షి:—ఓహో! మీయవస్థానము మీకును గలిగినట్లున్నదే!

సుబ్బరాయుఁడు:—(నవ్వుచు) "పరిహాసమున కన్నానుగాని, యతనివలె నేను చదువుకొన్న మూర్ఖుఁడనుకాను. ఐనను బ్రతిదినము సుభద్రమ్మ బలవంతపఱచి మిద్దెమీఁది కంపుట కింకను జిన్నవి

తానను కొన్న క్షేమము జరుగక వియ్యంకుఁడు మర్యాదగఁ జూచినందుకు శేషయ్య బంధువుల సద్గుణములకు లోలోన సంతసించుచు "అయ్యా! యందఱును కుశలులై యున్నారు. ఉత్తరము వ్రాయవలయుననియు, నుద్దేశము కాని, వీలుపడలే" దని చెప్పెను.

"పోనిండు మీ మనమరాలి కొఱకై వచ్చినారు. నే నెంత పాపిష్ఠించినను రాఁబో యెఱగరా" అనుచు రామచంద్రయ్య భార్యను నీళ్లు దెమ్మని, కాళ్లు గడుగుకొన నిప్పించెను. కల్యాణికిని వియ్యంకునిపై నెంతో నక్కసముగ నుండెఁగాని, "మనము చేసిన భాగ్య" మనుకొని యూరకుండెను.

మామగారి రాక నెఱిఁగి శోభావతి పరమానంద భరితయై, "తా నుద్రేకంబోయి మాటలాడకున్న, నాయనకు విచారముగునని యుఁ దనకొఱకు తనబిడ్డకొఱకే కదా వచ్చిరనియుఁ దలఁచి, బిడ్డను జంకనిడుకొని యెదుట నిలువఁబడి, "మామయ్యగారూ! మనయింట నందఱుఁ గుశలులే కదా? విజ్ఞానాక్షియు, మాణిక్యాంబయు; మనయింట నున్నారా?" యని యడుగ, శేషయ్య "అమ్మా అందఱుఁ గుశలులే" యనెను.

భార్య యతనితోఁ బలుకకుండుటఁ జూచి, యలక్ష్యము చేసెనని వియ్యంకుఁ డనుకొనునని యెంచి, కల్యాణిని బోధించుటకై రామచంద్రయ్య లోపలికి వెళ్లెను. అతఁడు లేచి వెళ్లుట చూచి, "అమ్మా! నేను చేసికొన్న పాప మీ దురాత్ముని కిట్టి చేటు వాటిల్లె" నని కంట నీరు పెట్టుకొనెను.

ఇటునటుఁ దిరిగిచూచి బిడ్డను జేతికిచ్చి సాహసమున శోభావతి మామగారియొద్ద కరిగి, "మామగారూ! అవి యన్నియు మఱచిపొండు. మనమే వెలిఁబుచ్చుకున్న లోకులు పరిహసించెదరు. అవినాశుఁ

అన్నయెంత చెనటియైనను, సుశీలయగు వదినెగారియందుఁ దల్లియందువలె భక్తివిశ్వాసములు గలిగియుండు సుబ్బరాయునకు నాయమబిడ్డపైఁ బ్రీతియున్నదని వేఱుగఁ జెప్పవలయునా? పినతండ్రి చేయిఁజాపఁగనే ముందెన్నఁడుఁ జూడకుండినను హేమవల్లి దోఁగాడుచుఁబోయి యతనియొడిలోఁ గూర్చుండెను. రామచంద్రయ్యయుఁ గల్యాణియు సుస్వాదత్తోఁ గుశలప్రశ్నఁ జేసిరి.

రామచంద్రయ్య—(పిల్ల తాతగారి యొద్దనున్నట్లే క్రొత్తవాఁడనియెంచక పినతండ్రియొడియందును నమ్మికతోఁ గూర్చుండుటఁజూచి) యేమోయి! సుబ్బరాయుఁడూ! మీపిల్లకేమైన మచ్చుపొడిఁ జల్లెదరా యేమి? కాకున్న నెవరిఁ జూచినను కీచుపిట్టవలె నరచు పిల్ల మీతండ్రిగారి యొద్దను, నలవాటైన పిల్లవలె నిక్కికూర్చుండినది.

కల్యాణి—(సుబ్బరాయునితో) అబ్బాయీ! యెన్నటికైనను మీపిల్ల మీయొద్దనే చేరును. మేమెంత చేసినను యెఱువువాండ్ర మేగదా? ఇట్లు మాటాడుచు నందఱు నవ్వుకొనుచుండిరి.

తుదకు హేమవల్లి పినతండ్రి స్థానమునకైన లేవనిచ్చినది కాదు. భోజనములైనతరువాత సుబ్బరాయుఁడు రామచంద్రయ్యను జూచి, మావా! రేపు పంచాంగశుద్ధి బాగున్నదని మాతండ్రిగారు వదినెను బిడ్డను బిలుచుకొని రమ్మనిరి.

రామచంద్రయ్య—ఏమోయి! ఒకపూటకెక్కువ నిలువఁగూడదనుచున్నారు. మీతండ్రిగారును నట్లేవెళ్ళిరి. మా బీదయింట రెండుపూటలుండి మమ్మానందింపఁ జేయఁగూడదా?

సుబ్బరాయుఁడు—(నవ్వుచు) మామా! మీరెన్నఁడట్లనుకొ

నేరముగలవారమై యుండియు, నీమె యిట్లన్నందుకే కోపపడఁ గూడదనుకొని, సుబ్బరాయుఁడు రామచంద్రయ్యనుజూచి "మామా పెద్దవారన్నందులకుఁ గోపమేటికి? ఐనను గుమార్తెల నెన్నఁడైన నుంచుకొనుటకు వీలగునా? మీచిన్నకొమార్తె నంపుచున్నవారము నిట్టికోపపడుచున్నారు

రామచంద్రయ్య—ఎన్నాళ్లున్నను తీగకుఁ గాయబరువగునా?

సుబ్బరాయుఁడు—మానది నెమాట యటులుంచినిచ్చి బిడ్డనుబంపుట యత్తకు మఱియుఁ గష్టముగనుండును

ఇట్లిరువురు మాటలాడుకొనుచుండ నింటిఁదిక్కుఁ గష్టముతోఁచ నేదనియెంచి శోభావతి లోపలికిఁబోయి తల్లినిజూచి, "అమ్మా! యిది యేమి? వెఱ్ఱిదానివలె గోడకుచేరగిలఁబడితివి. ఇపుడు వెళ్ళిన రెండు మాసములలో మరల వచ్చెదనుతే" యనెను.

కల్యాణి, కన్నులు దుడుచుకొనుచు గద్గదకంఠముతో "తల్లీ! నీవు వెళ్లవలసినదే, కాని యటనేమి సుఖింపఁబోయెదవు" అనిఆపలేని దుఃఖముతోఁ దరువాతఁ జెప్పలేక ముఖమునకుఁ జెంగడ్డముఁబెట్టుకొనివ్యసనపడుచుండెను. తనకై వగచుచుండు తల్లినిజూచి తనకువచ్చెడి దుఃఖమునాపుచుకొని తల్లిచెంత గూర్చుండి "అమ్మా కాలము మొక్కటిగా కరిగిన నుండునా? కష్టమనుభవించువారిని భగవంతుడు కనులు దెరచి చూడకుండునా? ఇటుచూడుము నీవేడ్చుచుండుట చూచి పిల్లదిగులుపడిపోయినది." అని బిడ్డను జేతికిచ్చెను.

కల్యాణి—(కన్నులుదుడుచుకొని బిడ్డను ముద్దుకొని) తల్లీ! మగనియొద్ద సుఖములేక పోవుటయే గాక మునువేపినను వేపుకొని తినుచున్న యత్తగారిక బిడ్డనుగూడఁ బొయిలోఁబెట్టి పెడలోఁదీయుచుండదా?

# శోభావతి.

## పదుమూఁడవ ప్రకరణము

---

లోకమునం దెవరికైనను మఱువలేనాఁ డెడబాటేమియు జంతగాఁ దోఁచదు. కాని, యది కలిగినపు డాయెడఁబాటే దుస్సహమై తోఁచును కదా! ఇక్కడ బిడ్డలుఁగన్న తలిదండ్రులన్న పేరేకాని, యపుడపుడే క్రొత్తగ నంకురించుచున్న యనురాగ మగుటచే శోభావతి పుట్టినింటికి వెళ్లగనే, పట్టాభిరాముని ప్రేమాంకురము విస్తరించి శాఖోపశాఖలై, వాని మనస్సంతయు నాక్రమించుకొనెను. అందుచే శోభావతిపై నున్న మమతలు క్షణక్షణమున కభివృద్ధి యగుచుండె. నన్నము మీఁద నిచ్ఛలేక, తన సొంతపనుల యందును మనసుపోక రాత్రులు కంటఁ గూరుకురాక, మంచముపైఁ బరుండి యిట్లని తల పోసికొనుచుండెను "హా నాయర్ధాంగియైన పతివ్రతా తిలకమునను విడచి పోనొల్లకుండెను కదా! ఇదేమి నావెఱ్ఱి! నేను కాలవశంబునఁ గటికవానికంటెఁ గ్రూరుఁడనై, నానా హింసఁ బెట్టినపుడు తానేక పుత్త్రియు, గారాబు పట్టియునైయుండియు, నేనెట్టి కష్టములకు నోర్చి పుట్టింటికైన వెళ్లక, నేనే శరణ్యమని, నాయింటఁ బడియుండిన నాసతీతిలక మిపుడు నను బాయ నెట్లు సమ్మతించెను! పాపము! నను బాయలేనని చింతిల్లిన నా ముద్దుగుమ్మను నేనే పొమ్మంటినిక దా! అపుడు యోజన లేక పొమ్మని సెలవిచ్చి యిపుడు వెఱ్ఱివానివలెఁ దపించు నావంటి మూఢుఁ డెవఁడుండును! నేఁ దెలివి లేక పడినపాట్లకు నంతటికి సహ్యము గలిగియుండ, నిపుడు నేనిట్లాలి యెడఁబాటు నోర్వలేనన్న విన్న వారు పరిహసింప కుందురా! తల్లికైన నినుమడియ

